గొలుసు కథ - 10

# భీవ్ ప్రణాళి

భాస్కర్ కారు వెంకోజీ యింటి ముందాగింది. గబగబా దిగి, వెళ్ళి కాల్ బెల్ నొక్కాడు. అప్పటికే వార్త అందుకొని వచ్చారేమో, వెంకోజీ మామగారు వచ్చి తలుపు తీశారు.

భాస్కర్ నమస్కరించి, జరిగిన ఘోరం విన్నానని, తనకు తెలీకుండా, అరెస్టులు జరిగి పోయాయని, అయినా సరే, తానెలాగైనా ప్రయత్నించి వెంకోజీని విడిపిస్తానని యిది పర్సనల్ గా చెప్పాలని వచ్చానన్నాడు.

వారు జరిగిందానికి చాలాచాలా బాధ పడ్డారు. వెంకోజీ భార్య యేడుపునాపుకోలేక పోయింది. ఆమెను వోదార్చి, యేవో వేదాంత పలుకులు వినిపించి బయల్దేరాడు.

అలాగే శర్మ, రామకృష్ణల యిళ్ళకు ప్రత్యేకంగా వెళ్ళి, వాళ్ళకు ధైర్యం చెప్పి వోదార్చాడు.

'తెలివి తేటలతో మెలగండిరా అన్నందుకు, నన్ను నానా తిప్పలు పెట్టారు! అనుభవించండి! లోలోపల అనుకుంటూ కారు స్టార్టు చేశాడు.

*** ***

ఐ.జి.కి జరిగింది వివరించి, స్టరుగు డి.సి.టి.ఓ. యిల్లు యెలా దోచుకుంది, తనకు యెలా డి.డి. పంపింది చెప్పాడు.

చివరకు యెలాగో ఆ దొంగలను పట్టుకున్నా నని చెప్పాడు.

ఐ.జి. తనని మెచ్చుకున్నాడు. 'చాలా తెలివి గల వాడివి' అన్నాడు. 'లక్ష రూపాయల చెక్కుని డిపార్టుమెంటుకి అప్పచెప్పావంటే, యీ రోజుల్లో యిది నమ్మలేనంత గొప్ప విషయ' మన్నాడు.

ఆ మాటలకి భాస్కర్ మనస్సు పొంగి పోయింది.

వెంకోజీ, శర్మ, రామకృష్ణలను వాళ్ళ వాళ్ళ స్వంత మనుషులు జామీను మీద మరునాడు వంటిగంటలోపు బయటికి తీసుకువచ్చారు.

*** ***

గోమతి అమ్మాళ్ మూడు షాపులు తిరిగి, చివ్వరికి పదిపైసలు తక్కువకు బేరంచేసి, రెండు కిలోల కందిపప్పుకొన్నది.

ఆమె కలెక్టర్ కమల కణ్ణన్‌గారి శ్రీమతి. తానే స్వయంగా యింట్లోకి కావలసిన వెచ్చాలను కొట్లన్నీ తిరిగి, యెక్కడ కాస్త తక్కువ ధరకు లభిస్తే అక్కడ కొని, కారులో తెచ్చు కుంటు కుంటుంది.

అందుకు ఒకటో, రెండో లీటర్ల పెట్రోలు కారుకు ఖర్చవుతుంది. అయినా, ఆమె లెక్క చెయ్యదు. యెందుకంటే, ఆ ఖర్చు ప్రభుత్వానిది.

ఆమె తిరిగి వస్తూండగా, ఫ్లాట్ ఫాం మీద ఒక గాద్రేజ్ బీరువా కనిపించింది. ఆగి, వాకబు చేసింది. ఆయన ఫారిన్ వెళ్ళిపో బోతున్నందువల్ల, యింట్లోవున్న సామాన్లన్నీ అమ్మివేస్తున్నాడట. కనుక, మీకు తోచిన ధర యిచ్చి తీసుకుపొమ్మన్నాడు.

కాస్త ఆలోచించింది గోమతి. బీరువా బాగుంది. పెద్దగా గీతలు కూడా పడలేదు. నాలుగొందలిస్తానంది.

అతను విస్తుపోయాడు. కొత్తదాని ఖరీదు పద్దెనిమిది వందలని, దీన్ని కొని నాలుగు నెలలే అయిందని అన్నాడు.

"సరే! ఆఖరి బేరం ఆరొందలు. ఇష్టమైతే యివ్వండి" అని, కారుకేసి సాగింది.

"యెవరో పెద్దింటివారు లాగున్నారు. తీసు కెళ్ళండి!" అన్నాడు.

"ఈ అడ్రసుకి దాన్ని రిక్షాలో తీసుకు రండి. డబ్బు యింటి దగ్గరే యిస్తా" అంది విజి టింగ్ కార్డు యిస్తూ.

అది చూచి, 'కలెక్టరు గారిల్లా!' అనుకొని "అలాగే" న్నాడు.

"మీ పేరు?" అడిగింది.

"బడేగులాం అలీఖాన్!"

"త్వరగా తీసుకురండి" అంటూ సాగింది.

అలీఖాన్ రిక్షాలో యెక్కించాడు బీరువా. కలెక్టరు గారింటికి సాగింది రిక్షా.

గోమతి తన గదిలో ఆ బీరువాకు తగిన చోటు సెలెక్టుచేసింది. అంతలో రిక్షా కాంపౌండులోకి వచ్చింది. రిక్షావాడు, తాను లోపలికి పడుతున్నారు. ఆమె మరో పనివాడిని తోడు పట్టమంది యెక్కడ గీతలు పడతాయో నని. మొత్తానికి ముగ్గురూ లోపలికి చేర్చా రు.

"యేమండీ! బీరువా మాలావు బరువుగా వుంది?" కలెక్టరుగారి పనివాడడిగాడు.

"యేమనుకున్నావు మరి! అల్లాటప్పాగాదు! అది గాద్రేజ్ బీరువా!" అలీఖాన్ దబాయించాడు.

"సరే సరే! నువ్వుపో!" గోమతి పనివాడిని పంపింది.

"మీ పేరుతో చెక్కు రాసిస్తాను", అంది చెక్కు బుక్కుతీసి.

"అమ్మా! నేను అర్జంటుగా అమ్ము కుంటు న్నవాడిని. ఆ చెక్కుని మీరే మార్చి, రొక్కం




యిప్పించండి, నాకు చెక్కువద్దు" అన్నాడు ఖాన్.

"పరేలే! ఆ తాళాలేవి?" అడిగింది.

"దానికే వున్నాయిగా" అంటూ, బీరువాకేసి చూచాడు. అవి కనిపించలేదు. జేబులు తడిమి చూచాడు. లేవు. రిక్షావాడినడిగాడు. రిక్షాలో యెక్కించేప్పుడే తాళాలు లేవన్నాడు వాడు.

"అయ్యయ్యో! ఆ కొట్టువద్ద వున్నాయిలా వుంది. ఒక పని చెయ్యండమ్మా, మీరు చెక్కు మార్చుకొని, డబ్బు తీసుకు రండి! ఈలోగా నేను తాళాలు వెతికి వుంచుతాను. డబ్బులిచ్చి,

తాళాలు తీసుకెళ్ళవచ్చు!'' అన్నాడు.

ఆలోచించింది గోమతి! వాచ్‌మన్‌కిచ్చి పంపితే!... అమ్మో! ఒకటా, రెండా? ఆరొందలు! వాడు ఆ చెక్కు మార్చుకొని, అటునించి, అటే వుడాయిస్తే...? యెందుకులే! అనుగొని, తానే బయల్దేరింది, నువ్వు రమ్మని. ఇద్దరు కారులో యెక్కారు.

మొదట బీరువా చూసిన చోట కారాపింది. అతను వెళ్ళి, వెతికి, తాళాలు తెచ్చాడు. మళ్ళీ యిద్దరూ బాంక్‌కి వెళ్ళారు. ఆమె డబ్బు తీసుకుంది. రెండుసార్లు లెక్కించి, ఆరొందలు అతని చేతిలో పెట్టింది. నమస్కారం పెట్టి, సెలవు తీసుకున్నాడు.

ఆమె నాలుగు కొట్లలో బేరమాడి అయిదు పైసలు తక్కువ ధరకి ఒక కొబ్బరికాయ కొన్నది. కొబ్బరికాయ నైవేద్యంతో బీరువాకి లక్ష్మీదేవిని ఆహ్వానించాలని ఆమె ఉద్దేశం.

ఇంటికొచ్చి తాళాలు పెట్టి బీరువా తెరిచి చూచింది. 'ఓకే! యమ చౌక! సాయంత్రం భర్త చూచి, తనని తెగ మెచ్చుకుంటాడు.' అనుకొని, స్నానంచేసి, పట్టుచీరె కట్టుకొని, పూజ చెయ్యాలనుకుంది.


# యోగి

? ? ?

వివరాలు పైవారం!


పట్టు చీరెకోసం బీరువా తెరిచింది. ఒక్కసారి నోరు వెళ్ళబెట్టింది. లాకర్ చూచింది, నగలకోసం, అదీ ఖాళీ, గుండె దడదడలాడింది.

గబాగబా భర్త బీరువా తెరిచింది. అదీ గోవిందా! కూతురు బీరువా చూచింది! అదీ అంతే! నిశ్చేష్టురాలై కూలబడ్డది.

*** ***

బడేగులాం ఆలీఖాన్ చేసిన ఘోరమైన దొంగతనం గురించి కలెక్టర్ కమల కణ్ణన్ పోలీస్‌కి రిపోర్టిచ్చారు.

అది విని, పోలీసు కమీషనర్ భాస్కర్ మండి పడ్డాడు. వెంటనే పోలీసులు రంగంలోకి దిగారు. మళ్ళీ శర్మ, వెంకోజీ, రామకృష్ణలను అరెస్టు చేశారు.

రెండ్రోజుల తరువాత భాస్కర్‌కి, తన మామగారి దగ్గర్నుండి ఒక రిజిస్టర్ కవరు వచ్చింది.

'మామగారు తనకెప్పుడు ఆఫీసుకి ఉత్తరం రాయలేదే! యేమిటబ్బాయిప్పుడు?' అనుకొని కవరు తెరిచాడు, షాక్ తిన్నాడు.


(పై వారం)


## విడుదలైనది

*"భగవంతుడు ఈ జీవితాన్ని నాకిచ్చినందుకు కృతజ్ఞత — లక్ష్మిని ఇచ్చినందుకు మరీ మరీ కృతజ్ఞతలు" శివా*

శివా జీవితంలో లక్ష్మి ఎవరు?

శ్రీమతి యద్దనపూడి సులోచనారాణి నవల




ఒంటరి నక్షత్రం

మొదటి భాగం 20-00

ఒంటరి నక్షత్రం

రెండవ భాగం 20-00

అన్ని పుస్తకాల షాపులలో దొరుకుతుంది. లేదా పుస్తకం ధరకు రు.3లు కలిపి M.O. పంపండి. రిజిష్టర్ పోస్టులో పుస్తకం పంపుతాము.

## క్వాలిటీ పబ్లిషర్స్

రామమందిర వీధి, విజయవాడ — 520 002



**Phone:512**

## SRI VENKATESWARA TECHNICAL AGRICULTURE TRAINING COLLEGE

**POST BOX NO:30, CHILAKALURIPET-522616**

**(Govt. Regd. Recognised)**

## ఉద్యోగ అవకాశములకు

### ఉచిత శిక్షణా కళాశాల

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారిచే నడుపబడుచున్న అగ్రికల్చర్ టెక్నికల్ పరీక్షలకు తెలుగులో 3 నెలలు పోస్టల్ ద్వారా ఉచిత శిక్షణ. ఖాళీల సంఖ్య 400, SC/ST లకు 100, ఈ కోర్సు పాసైయిన వారికి ప్రావీణ్యత ప్రాతిపదికపై మా ద్వారా నెలకు రూ.800/- జీతముగల ఉద్యోగములలో నియమింపబడుదురు. స్త్రీలు కూడా అర్హులే.

విద్యార్హత: 7వ తరగతి నుండి 8,9, SSC, INTER, DEGREE వరకు మరియు అక్టోబర్‌లో SSC, INTER, పరీక్షలు వ్రాసిన వారికి ఈ శిక్షణ ఎంతో ఉపయోగకరము. ప్రస్తుతము ఈ శిక్షణ తీసుకొను వారికి 1986 మార్చిలో ప్రభుత్వ పరీక్షలు జరుగును.

శిక్షణలో చేరిన స్త్రీ, పురుష అభ్యర్థులకు ప్రతివారము కోచింగ్ మెటీరియల్ ఉచితముగా POST ద్వారా పంపగలము. శిక్షణ పొందగోరు అభ్యర్థులు పూర్తి వివరములకు అప్లికేషన్ ఫారమునకు 10 రోజులలోగా రు.5/- M.O ద్వారా పంపి పొందవచ్చును.

**PRINCIPAL**